

స్థానిక సమరానికి సిద్ధం



- జిల్లాకు చేరిన ఎన్నికల సామగ్రి
- పల్లెల్లో మొదలైన ఎన్నికల సందడి
- మూడు దశల్లో నిర్వహణకు సన్నాహాలు
- ఇక ప్రతిసారీ రిజర్వేషన్లలో మార్పులు
- ఇద్దరికి మించి పిల్లలున్నా పోటీకి చాన్స్

మంచిర్యాల, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉంది. ఈ మేరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. గ్రామ పంచాయతీల్లో పాలకవర్గాల పదవీకాలం గత సంవత్సరం జనవరిలో ముగియగా, జిల్లా పరిషత్, మండల పరిషత్‌ల పాలక వర్గాల పదవీకాలం జూలైతో ముగిసింది. దీంతో స్థానిక సంస్థల పాలన ప్రత్యేకాధికారుల చేతుల్లోకి వెళ్లింది. ప్రస్తుతం ఎన్నికల నిర్వహణ అనివార్యం కావడంతో త్వరలో నోటిఫికేషన్ జారీ అయ్యే అవకాశాలున్నాయి. దీంతో పల్లెల్లో ఇప్పటి నుంచే ఎన్నికల సందడి మొదలైంది. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ పదవులకు పోటీచేసే ఆశావహులు టిక్కెట్ల కోసం ఎమ్మెల్యే మెప్పు పొందేందుకు ఆరాటపడుతున్నారు. పల్లెల్లో పనులను అన్నీ తామై చేస్తున్నారు.

ప్రతిసారీ రిజర్వేషన్లలో మార్పు...

స్థానిక సంస్థల ఎన్నికలకు ఈ సారి రిజర్వేషన్లలో మార్పులు జరుగనున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధనల్లో రాష్ట్ర ప్రభుత్వం మార్పులు చేసింది. ఇప్పటి వరకు ఒకసారి రిజర్వేషన్ ఖరారైతే అది పదేళ్ల పాటు అమలయ్యేది. కానీ రేవంత్ ప్రభుత్వం దానిని ఐదేళ్లకు కుదించింది. దీని ప్రకారం ప్రతి ఐదేళ్లకు ఒకసారి రిజర్వేషన్లు మారనున్నాయి. ఈ మేరకు చట్ట సవరణకు కేబినెట్ కూడా ఆమోద ముద్ర వేసింది. చట్ట సవరణ కారణం సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ, జడ్పీ చైర్మన్‌లకు సంబంధించిన రిజర్వేషన్లు మారనున్నాయి. బీసీ కులగణన జరిగినందున ఆ సామాజిక వర్గానికి సంబంధించి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాల్సి ఉంటుంది. దీంతో ఇప్పుడున్న స్థానాలకు అధనంగా సీట్లు కేటాయింపు జరుగుతుంది. దీంతో ఇంతకాలం రిజర్వేషన్లు అనుకూలించక పోటీకి దూరంగా ఉన్న బీసీ సామాజిక వర్గాలకు కులగణన అనంతరం ఆ అవకాశం లభించనుంది. రిజర్వేషన్లు మారనుండటంతో సర్పంచ్ ఎన్నికలకోసం సిద్ధమవుతున్న ఆశావహులు ఈ సారి తమ అధృష్టాన్ని పరీక్షించుకోవాలనే కుతూహలంతో ఉన్నారు.

ఇద్దరికన్నా ఎక్కువ మంది పిల్లలున్నా పోటీ..

ఇద్దరికన్నా ఎక్కువమంది పిల్లలు ఉన్న తల్లిదండ్రులు సైతం స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసే అవకాశం ఈసారి లభించింది. గతంలో ముగ్గురు, అంతకన్నా ఎక్కువ మంది పిల్లలున్న వారు పోటీకి అనర్హులుగా ఉండేవారు. ఈ సారి ఇద్దరి కన్నా ఎ క్కువ మంది పిల్లలు ఉన్నవారికి కూడా అవకాశం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చట్ట సవరణ చేసింది. దీంతో పోటీ చేసే ఆలోచన ఉండి, ఇంతకాలం ఎన్నికలకు దూరంగా ఉన్న తల్లిదండ్రులు కూడా బరిలో నిలిచేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

జిల్లా పరిషత్ కార్యాలయం

జిల్లాలో 621 గ్రామాలు...

స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో జిల్లాలోని 311 గ్రామ పంచాయతీల పరిధిలోని 621 గ్రామాల్లో ఎన్నికల సందడి నెలకొంది. జిల్లాలో రెండు పంచాయతీ డివిజన్లలో 16 మండలాలు ఉండగా, వాటి పరిధిలో మొత్తం 2730 వార్డులు ఉన్నాయి. మొత్తం ఓటర్లు 3,78,912 మంది ఉండగా..

(తరువాయి 7వ పేజీలో)

100శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి



ఉపాధ్యాయులకు శిక్షణలో మెలకువలు తెలియజేస్తున్న హెచ్‌ఎం శ్రీనివాస్

దండేపల్లి, జనవరి21 (ఆంధ్ర జ్యోతి): ప్రభుత్వ పాఠశాలోని చదువు కుంటున్న పదోతరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవో దుర్గం చిన్నయ్య సూచించారు. దండేపల్లిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలోని మంగళవారం లక్షెట్టిపేట, జన్నారం, దండేపల్లి మండలాల భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలపట్ల ఆందోళన చెందకుండా ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు నరేందుల శ్రీనివాస్, కాంపెక్స్ కార్యదర్శి మనోహర్, రిసోర్స్ పర్సన్‌లు పాత రమేష్, రమేష్, సీఆర్పీ గరిగె నర్సయ్య పాల్గొన్నారు.

బాధిత మహిళలకు భరోసా కల్పించాలి

- మంచిర్యాల డీసీపీ భాస్కర్

మంచిర్యాల క్రైం, జనవరి 21(ఆంధ్ర జ్యోతి) : బాధిత మహిళలకు మేమున్నామనే భరోసా కల్పించాలని మంచిర్యాల డీసీపీ భాస్కర్ అన్నారు. మంగళవారం డీసీపీ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ మంచిర్యాల జోన్ పరిధి షీటీములు ప్రధానంగా హాట్ స్పాట్స్‌ను ప్రతిరోజు సందర్శించడం, పాఠశాలలు, కళాశాలలో అదేవిధంగా ప్రధాన కూడళ్ల వద్ద మహిళా భద్రత పై అవగాహన కార్యక్రమాలు, మహిళా యువతలో ఉండే హాస్టళ్లను సందర్శించి అక్కడ తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా సెక్యూరిటీ గార్డు, ఒక మహిళ ఇన్‌చార్జి తప్పని సరిగా ఉండేలా చూడాలి అదేవిధంగా అక్కడ పనిచేసే వారి పూర్తి వివరాలు తెలుసుకోవాలన్నారు. భరోసా సెంటర్లో లీగల్ అడ్వైజర్, కౌన్సిలర్, మెడికల్ ఎల్ల ప్పుడూ అందుబాటులో ఉండాలని, లైంగిక వేధింపులకు గురైన మహిళలు లేదా బాలికలకు సంబంధించిన కేసు పోలీస్ స్టేషన్లో నమోదు కాబ డిన సమ యం నుంచి బాధితులకు సపోర్టుగా వారి మానసిక పరిస్థితి, వారి విద్యా పరిస్థితుల గురించి సమాచారం తెలుసు కుంటూ వారికి భరోసా కల్పిస్తూ ఉండాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో షైలా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, మంచిర్యాల జోన్ షీ టీం ఇన్‌చార్జి మహిళా ఎస్సై హైమ, భరోసా సెంటర్ సిబ్బంది మరియు షీ టీం సిబ్బంది పాల్గొన్నారు.



ప్రతిపాదనలకే పరిమితం

- వన్యప్రాణుల సంరక్షణ కేంద్రం ఏర్పాటుపై స్పందన కరువు
- నెల క్రితం తడోబా-కడంబా ప్రాంతానికి కారిడార్ గుర్తింపు 6

వంటింట్లోకి గానుగ నూనె..

- ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తున్న ప్రజలు
- రోజు రోజుకూ పెరుగుతున్న వినియోగం 7



గానుగ ద్వారా తీసిన నూనెలు

తప్పుడు కేసులు పెట్టి భయపెడుతున్నారు...

- మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు

నస్పూర్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులపై తప్పుడు కేసు పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నరని మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ఆరోపించారు. నస్పూర్ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 18వవార్డు తీగల్ పహాడ్‌కు చెందిన బీఆర్ఎస్ ప్రశాంత్ అనే కార్యకర్తపై అక్రమంగా ఎస్సీఎస్టీ అట్రాసిటీ, ఇతర సెక్షన్లపై కేసునమోదు చేయించడంలో కాంగ్రెస్ నాయకుల పాత్ర ఉందన్నారు. అధికారం శాశ్వతం కాదని వచ్చే 2028లో తాము అధికారంలోకి వస్తామని, ప్రతిదానికి సమాధానం అప్పుడు వస్తుందన్నారు. ఇంటి ముందుర ఉన్న యువ తికి చెందిన ఈ-మెయిల్ ఐడీని మరొక వ్యక్తి ఓపెన్ చేసి తప్పుడు సమాచారం సెండ్ చేయడం వలన ఆ యువతి ఉద్యోగం ఆగిపోయిందన్నారు. యువతికి అన్యాయం జరిగిందని అడిగినందుకు కందుల ప్రశాంత్‌పై అక్రమ కేసునమోదు చేయించారన్నారు. సోమవారం మధ్యాహ్నం అదుపులోకి తీసుకుని అర్థరాత్రి విచారణ పేరిట ఇళ్లకు వెళ్లి విచారణ చేయడమేమిటని ప్రశ్నించారు. ఏమి చెప్పవద్దని యువతిని పోలీసులు బెదిరింపులకు గురి చేసారన్నారు. దీనిపై పోలీస్ ఉన్నతాధికారులకు పిర్యాదు చేయనున్నట్లు దివాకర్‌రావు వెల్లడించారు. నస్పూర్‌లో ఎన్నికల తర్వాత ఇళ్లు కూల్చి భయందోళనలు సృష్టించారని, టీఎస్‌జీవోల ఇళ్లను ఆపినవారు మళ్లీ వాటిని ఏలా కొనసాగిస్తున్నరని ప్రశ్నించారు. ప్రశాంత వాతావరణ చెదిరిపోయిందని, ప్రతిపక్షాలపై కేసులు పెట్టడం, దాడులకు పాల్పడడం జరుగుతుందన్నారు. ప్రశాంత్ పెట్టిన అక్రమ కేసు రాజకీయ కక్షతో పెట్టారని, దీనిని ఖండిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి మెరుగు పవన్ కుమార్, నాయకులు వంగ తిరుపతి, గోగుల రవీందర్ రెడ్డి, పానుగంటి సత్తయ్య, సంపత్ కుమార్, జనార్ధన్, రవి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

- కలెక్టరేట్ ఎదుట ఆశా వర్కర్ల ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఆశా వర్కర్లు

నస్పూర్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆశా వర్కర్ల యూనియన్ (సీఐటీయు) ఆధ్వర్యంలో మంగళవారం నస్పూర్‌లోని కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. అంతకు ముందు ప్రధానరహదారి కమాన్ వద్ద నుంచి కలెక్టరేట్ వద్దకు ఊరేగింపుగా తరలివచ్చారు. అనంతరం కలెక్టర్ కుమార్ దీపక్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షకార్యదర్శులు సమ్మక్క, శోభ, సీఐటీయూ జిల్లా నాయకులు చల్లూరి దేవదాస్‌లు మాట్లాడు తూ ఆశాలకు వచ్చే నెలలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఫిక్సిడ్ వేతనం రూ. 18వేలను నిర్ణయించాలని డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చి హామీ ప్రకారం రూ. 50లక్షల ఇన్సూరెన్స్ చెల్లింపునకు ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన ఆశ వర్కర్లు హజరైయ్యారు.

ప్రతీ ఒక్కరు సేవాభావాన్ని పెంపొందించుకోవాలి

- లక్షెట్టిపేట మున్సిపల్ చైర్మన్ నలుమాసు కాంతయ్య



విద్యార్థులకు సైకిల్స్ అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ కాంతయ్య

లక్షెట్టిపేట, జనవరి, 21 (ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరూ సేవా భావాలను పెంపొందించుకోవాలని, రోటరీ క్లబ్ చేస్తున్న సేవలు భేష్ అని లక్షెట్టిపేట మున్సిపల్ చైర్మన్ నలుమాసు కాంతయ్య అన్నారు. పట్టణ కేంద్రంలో మంగళవారం లక్షెట్టిపేట రోటరీక్లబ్ ఆఫ్ గ్రీన్‌క్రాంప్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మహిళలకు సైకిళ్లు, కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కొన్నేళ్లుగా మన ప్రాంతంలో నిరుపేద మహిళలను గుర్తించి ఉపాధి అవకాశాలను కల్పించడం కోసం కుట్టు మిషన్లు అందజేస్తున్నామన్నారు. అనంతరం సభ్యులతో కలిసి రోటరీ క్లబ్ మంజూరు చేసిన సుమారు 11మంది విద్యార్థినులకు సైకిళ్లతో పాటు 20 మంది నిరుపేద మహిళలకు ఉపాధి కల్పించడం కోసం కుట్టు మిషన్లను అందజేశారు. ఈకార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు పల్లెర్ల మనోహర్, ప్రధానకార్యదర్శి చింతల శ్రీనివాస్, ట్రెజరర్ బోనగిరి కిషన్, చాటర్ అధ్యక్షుడు బాశెట్టి చంద్రగుప్తతో పాటు సభ్యులు పాల్గొన్నారు.

కళలతోనే ప్రజా చైతన్యం

మందమర్రిటౌన్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : పాటలు, కళా ప్రదర్శనలతోనే ప్రజా చైతన్యం సాధ్యమని మందమర్రి ఎస్‌ఐ రాజశేఖర్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని వెంకటేశ్వరాలయంలో రిథమ్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1, 2 తేదీల్లో నిర్వహించే రాష్ట్ర స్థాయి సంస్కృతిక పోటీల పోస్టర్లను విడుదల చేశారు. రిథమ్ డాన్స్ అకాడమీ సిల్వర్ జూబ్లి వేడుకలను పురస్కరించుకుని రెండు రోజులు కార్యక్రమాలు ఉంటాయని సీనియర్ కళాకారుడు సాధనవేని ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారులు రాజే శ్వర్‌రావు, నరేష్, సంతోష్, పోశం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు స్పందించాలి

మందమర్రిటౌన్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : మందమర్రి పట్టణంలోని మార్కెట్ సెంటర్‌లో అక్రమ నిర్మాణాలను మున్సిపల్ అధికారులు తొలగించాలని బీఎస్పీ చెన్నూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముల్కల రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల ఆర్టీసీ బస్టాండ్ గోడను ఆనుకుని ఉపాధి లేక పాన్ టేలాలు వేసు కుంటే వాటిని తొలగించారని ఇది సరైంది కాదన్నారు. ఎదురుగా ఉన్న పలు షాపుల యాజమానులు బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతుంటే మున్సిపల్ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఏమాత్రం టౌన్ ప్లానింగ్‌లేకుండా వ్యాపారులు నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. రోడ్డును, గల్లీలను కబ్జా చేసుకుని నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. నాలాలను మూసి వేసి నిర్మా ణాలు చేస్తుండడంతో కంపు కొడుతుందన్నారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకపోతే మున్సిపల్ కార్యాల యం ముందు దీక్షలు చేపడతామని పేర్కొన్నారు.

గందరగోళంగా గ్రామసభలు

- అధికారులను నిలదీసిన ప్రజలు



సమస్య వివరిస్తున్న మాజీ సర్పంచు రమేష్

భీమారం, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని 10 గ్రామపంచాయతీల్లో మంగళవారం అధికారులు నిర్వహించిన గ్రామసభల్లో గందరగోళం నెలకొంది. ప్రజాపాలనలో సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను గ్రామసభల్లో వివరించారు. దీంతో గ్రామ సభల్లో గందరగోళ వాతావరణం ఎదురైంది. తమకు అర్హత ఉన్నా లబ్ది జరగడం లేదని ఇలా ఎన్నేసార్లు మోసపోతున్నామని అధికారులను ప్రజలు నిలదీశారు. అర్హులకు ప్రభుత్వ ఫలాలు అందేలా చూస్తామని అధికారులు పేర్కొంటున్నారు. పోలంపల్లిలో నిర్వహించిన గ్రామ సభలో అధికారులపై గ్రామస్తులు కన్నెర్ర జేశారు. గ్రామంలో కొంత మందికి ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా వారికే ప్రభుత్వ ఫలాలు అందుతున్నాయని తమకు ఎందుకు అందడం లేదని అధికారులను నిలదీశారు. ప్రజలకు, అధికారుల మధ్య స్వల్ప వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా పలువురు నాయకులు, గ్రామస్థులు మళ్లీ సర్వే చేసి అర్హుల జాబితాను అధికారులు ప్రకటించాలని పేర్కొన్నారు. అలాగే తమ గ్రామానికి రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శి లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని పోలంపల్లి మాజీ సర్పంచు దర్శనాల రమేష్ తహసీల్దార్‌కు తెలుపగా ఉన్నతాధికారులకు తెలియజేస్తానన్నారు. రీ సర్వే చేసి అర్హులను గుర్తించాలని కోరారు. రీ సర్వేచేస్తామని తహసీ ల్దార్ సదానందం తెలిపారు.

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోండి

- కలెక్టర్ కుమార్ దీపక్



వార్డులో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

శ్రీరాంపూర్, జనవరి 21(ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. నస్పూర్ మున్సిపాలిటీలోని శ్రీరాంపూర్ ఏరియాలో మంగళవారం 1 నుంచి 8 వార్డుల్లో వార్డు కమిటీ సమావేశాలు ఏర్పాటు చేయగా, 5వవార్డులో ఆయన మాటాడారు. ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్‌కార్డులు, రేషన్ కార్డుల్లో సవరణలు, రైతుభరోసా కల్పిస్తున్నట్లు చెప్పారు. కొందరికి నూతనంగా కార్డులు మంజూరయ్యాయని, ఆయా జాబితాల్లో పేర్లు లేనివారు అర్హులైతే నూతనంగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రేషన్‌కార్డులు కలిగి ఉండి కుటుంబ సభ్యుల పేర్లు లేకుంటే కేసు నమోదు చేసుకో వచ్చని సూచించారు. 8వవార్డులో అదనపు కలెక్టర్ సభావత్ మోతీలాల్ మాట్లాడుతూ, ప్రభుత్వం ద్వారా వచ్చిన అవకాశాన్ని సద్వి ని యోగం చేసు కొని వివిధ పథకాల్లో లబ్ధి పొందాలని కోరారు. ఆ యా సమావేశాల్లో నస్పూర్ మున్సిపల్ చైర్మన్ సరిమిల్ల వేణు, వైస్ చైర్మన్ గెల్లు రజిత-మల్లేష్, మున్సిపల్ కమిషనర్ చిట్యాల సతీష్, డిప్యూ టీ తహసీల్దార్ రాజేశ్వర్‌రావు, మున్సిపల్ మేనేజర్ కరుణాకర్, స్థానిక కౌన్సిలర్లు, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు

- కొరెంగ ఆనంద్‌రావ్, ఈవో, జైనూరు



ఆంధ్రజ్యోతి: గ్రామస్థులకు రక్షిత నీరు అందిస్తున్నారా?

ఈవో: జైనూరు మేజర్ గ్రామపంచాయతీ వాసులకు నిత్యం రక్షిత మంచి నీరు అందిస్తున్నాం. వేసవిలోనూ ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటాం.

ఆంధ్రజ్యోతి: గ్రామపంచాయతీ ఆదాయం పెంపునకు తీసుకుంటున్న చర్యలు ఏంటి?

ఈవో: జైనూరు మేజర్ గ్రామపంచాయతీ ఆదాయం మెరుగుపర్చేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాం. త్వరలోనే అమలు చేస్తాం.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి: ఇందిరమ్మ ఇళ్ల సర్వే ఎలా కొనసాగుతోంది?

ఈవో: ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ సర్వే ఇదివరకే 99శాతం పూర్తయింది. సర్వే చేపడుతున్న క్రమంలో లబ్ధిదారులు అందుబాటులో లేక పోవడం, ఫోన్ చేసినా స్పందిచకపోవడం వంటి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పేదవారిని గుర్తించి తుదినివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తున్నాం.

- జైనూర్, (ఆంధ్రజ్యోతి)

ప్రతిపాదనలకే పరిమితం



కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్‌నగర్ కారిడార్ అడవులు పులులకు అవాసంగా మారాయి. మహారాష్ట్రలోని తడోబా టైగర్‌జోన్ నుంచి వస్తున్న పులులు కాగజ్‌నగర్ డివిజన్‌లోని అడవుల్లో తరచూ సంచరిస్తుండడంతో అధికారులు సంరక్షణ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించారు.

- వన్యప్రాణుల సంరక్షణ కేంద్రం ఏర్పాటుపై స్పందన కరువు
- నెల క్రితం తడోబా-కడంబా ప్రాంతానికి కారిడార్ గుర్తింపు
- మూడేళ్లుగా పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం

కాగజ్‌నగర్, జనవరి 21(ఆంధ్రజ్యోతి): వన్యప్రాణుల సంరక్షణ కేంద్రం ఏర్పాటు విషయం మూడేళ్లుగా ప్రతిపాదనలకే పరిమితమైంది. కాగజ్‌నగర్ అటవీ ప్రాంతంలో మహారాష్ట్ర తడోబా నుంచి పులుల సంఖ్య కాగజ్‌నగర్ అటవీ డివిజన్ ప్రాంతానికి రాకపోకలు సాగించాయి. ఈ ప్రాంతంలోని కడంబాలో పులులు పిల్లలకు జన్మనిస్తుండడంతో ఈ ప్రాంతాన్ని వన్యప్రాణుల సంరక్షణ కేంద్రంగా గుర్తించాలని నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ(ఎన్‌టీసీఏ) అధికారులకు స్థానిక అటవీశాఖ అధికారులు మూడేళ్ల క్రితం నివేదిక పంపించారు. మహారాష్ట్ర నుంచి కాగజ్‌నగర్‌కు పులుల రాక పెరుగుతుండటంతో ఈ ప్రాంతాన్ని నెల రోజుల క్రితం కారిడార్‌గా గుర్తించారు. కాని వన్యప్రాణుల సంరక్షణ కేంద్రంగా గుర్తించడం లేదు. కాగజ్‌నగర్ డివిజన్‌లో దట్టమైన అటవీ ప్రాంతాలైన కడంబా, మాలిని ప్రాంతాలు ఉన్నాయి. దీంతో ఈ ప్రాంతంలో ఆవాసం చేసుకునేందుకు పులులు వస్తున్నాయి. ఒక్క కడంబాలోనే 12 డెన్‌లున్నట్టు అటవీ శాఖ అధికారులు కొంతకాలం క్రితం గుర్తించారు.

● ఫాల్గుణ పెద్ద పులి..

ఫాల్గుణ పెద్ద పులి కాగజ్‌నగర్ డివిజన్‌లో అడుగు పెట్టిన అనంతరం ఈ ప్రాంతాన్ని కారిడార్‌గా గుర్తించాలని అధికారులు ప్రతిపాదించారు. మొదట 2013లో తడోబా నుంచి సిర్పూర్(టి) మండలంలోని పులి వచ్చినట్లు అధికారులు గుర్తించారు. మహారాష్ట లోని తడోబా టైగన్ జోన్ నుంచి కాగజ్‌నగర్ కారిడార్‌లోకి 2016లో ఫాల్గుణ పెద్ద పులి అడుగు పెట్టింది. ఇక్కడే అవాసం ఏర్పాటు చేసుకున్నది. రెండు విడుతల్లో ఫాల్గుణ పెద్దపులి 8 పిల్లలకు జన్మనిచ్చిందని అప్పట్లో అధికారులు స్పష్టం చేశారు. దేశంలోనే రెండో అతి పెద్ద పులి కావడంతో ఫారెస్టు అధికారులు దాని సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. 2018లో సెంట్రల్ స్పానర్స్ స్కీం ప్రాజెక్టు టైగర్ బృందం కాగజ్‌నగర్ డివిజన్‌లోని అటవీ ప్రాంతాన్ని పరిశీలించింది. పులి ఆవాసాలు, సంతానోత్పత్తికి అనుకూలంగా ఉందని ధ్రువీకరించింది. అనంతరం పాల్గుణ పులి మీద పోస్టల్ స్టాంప్ కూడా కేంద్రం ప్రభుత్వం విడుదల చేసింది. కాగా వన్యప్రాణుల సంరక్షణ కేంద్రంగా గుర్తించక పోవడంతో వన్యప్రాణి ప్రేమికులు అసంతృప్తికి గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డివిజన్‌వాసులు కోరుతున్నారు.

పులుల సంరక్షణకోసం చర్యలు..

-వినయ్ కుమార్‌సాహు, ఎఫ్‌డీవో, కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ అటవీ ప్రాంతంలోని కడంబా, పెంచికల్‌పేట ప్రాంతంలో పులుల సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నాం. పులులకు రాత్రివేళల్లోనే ఆహారం కోసం జంతువులపై దాడి చేసేందుకు వీలుగా ఉంటుంది. పులుల సంరక్షణ కోసం గ్రామస్థులకు అవగాహన కార్యక్రమాల నిర్వహిస్తున్నాం. పులి దాడి నుంచి రక్షించే విధానాలను కూడా వివరిస్తున్నాం. పస్తుతం కారిడార్‌గా గుర్తింపు వచ్చింది. వన్యప్రాణుల సంరక్షణ కేంద్రం ఏర్పాటుకు అనుమతి లభిస్తే మరిన్ని సస్యరక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది.

గుడుంబా తయారు చేస్తే చర్యలు

బెల్లంపల్లి, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : గుడుంబా తయారు చేసినా, విక్రయించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ ఇంద్రప్రసాద్ అన్నారు. ఆయన మాట్లాడుతూ మంగళవారం నాటుసారా నిర్మూలన కోసం స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా మందమర్రిమండలం పులిమడుగు, కాసిపేట మండలం మామిడిగూడ గ్రామాల్లో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో నాటు సారా తయారు చేస్తున్న కిషన్ , రాజు, నాగమ్మలను అదుపులోకి తీసుకుని 16 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. ఈ దాడుల్లో మంచిర్యాల డీటీఎఫ్‌సీఐ సమ్మయ్య, ఎక్సైజ్ ఎస్‌ఐలు వెంకటేష్,మనీషా రాథోడ్, సిబ్బంది సురేష్, అజయ్, గణేష్, విజయ, రవీందర్ తదతరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర సమరయోధుడి మృతి



శ్రీనివాసరావు(ఫైల్)

ఆసిఫాబాద్, జనవరి 21(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రానికి చెందిన స్వాతంత్ర సమరయోధుడు దండనాయకుల శ్రీనివాసరావు(97) మంగళవారం మృతి చెందారు. జిల్లా కేంద్రంలో పుట్టి స్వతంత్ర సమయంలో హైదరాబాద్ సంస్థానాన్ని పరిపాలిస్తున్న నిజాం పాలకులకు వ్యతిరేంకగా జిల్లాలో జరిగిన పోరాటంలో తన వంతు పాత్ర పోషించారు. నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాటంతో పాటు స్వాతంత్ర సమరయోధుడిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎన్నో అవార్డులు రివార్డులు సొంతం చేస్తున్నారు. శ్రీనివాసరావుకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. ఆయన కుమారుల్లో తెలుగు, టెలివిజన్, రచయితల సంఘం వ్యవస్థాపకుడు నాగబాల సురేష్ ఉన్నారు. అంత్యక్రి యలకు స్థానికులతో పాటు ఇతర ప్రముఖులు హాజరయ్యారు.

ఎంపీడీవో కార్యాలయంలో భగ్గుమన్న విభేదాలు

● ఎంపీవో గదికి తాళం వేసిన ఎంపీడీవో

తాండూర్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : తాండూర్ మండల పరిషత్ కార్యాలయంలో నెల రోజులుగా ఎంపీవో, ఎంపీడీవో, సిబ్బంది మధ్య విభేదాలు బగ్గుమంటున్నాయి. మూడు రోజు లుగా ఎంపీడీవో ఎంపీవో గదికి తాళం వేయడంతో సిబ్బంది మధ్య విభేదాలు ఒక్కసారిగా వెలుగులోకి వచ్చాయి. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ సమ యానికి రాలేదన్న విషయంలో కంప్యూటర్ ఆపరేటర్ ఎంపీడీవో కార్యాలయంలోకి రావద్దంటూ ఎంపీడీ వో ఎంపీవో గదిలో ఉన్న కంప్యూటర్‌లను ఉపయోగించవద్దంటూ ఎంపీవో గదికి తాళం వేశా రని చర్చ మండలంలో జోరుగా సాగుతోంది. ఎంపీవో గదిలో ఉన్న కంప్యూటర్‌లను వాడే పరిస్థి తి లేకపోవడంతో గ్రామపంచాయతీలోని కంప్యూటర్‌లను వాడుకుంటున్నట్లు సమాచారం.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

కాసిపేట, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి ఆంగ్ల భాష పోటీల్లో కాసిపేట మోడల్ స్కూ ల్‌కు చెందిన ఎ. అభివర్ధిని , శ్రీవాత్సవలు ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లుక్కైకైకై ఎల్టా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బాబ్జీ తెలిపారు. మంగళవారం ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఇంగ్లీష్ ఒలంపియాడ్, వ్యక్తిత్వ పోటీల్లో కాసిపేట మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక య్యారని తెలిపారు. ఈ నెల31న హైద్రాబాద్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలి పారు. డీఈవో యాదయ్య, మండల కన్వీనర్ పుష్పలత,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అబ్దుల్ కలీల్, గైడ్ టీచర్ దర్శి సత్యనారాయణ అభినందంచారు.

రాష్ట్ర స్థాయి ఉపన్యాస పోటీలకు..

జన్నారం, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని జ్పీహెచ్ ఎస్ బాలికల పాఠశాలలో మంగళవారం ఎల్టా ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఉపన్యాన పోటీల్లో కిష్టాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని అరవింద్‌రాణి ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైందని ప్రధానోపాధ్యాయుడు రాజన్న తెలిపారు. డీఈవో యాదయ్య ప్రశంసా పత్రం అందించినట్లు తెలిపారు. విద్యార్థినిని ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు కమలాకర్, మురళీ, రాజన్న, గోవర్ధన్‌గైడ్ టీచర్లు ప్రకాష్ బనావత్, మణెమ్మ అభినందించారు.

కొనసాగుతున్న దీక్షలు

ఆసిఫాబాద్, జనవరి 21(ఆంధ్రజ్యోతి): విద్యుత్ శాఖలో పని చేస్తున్న ఆర్టిజన్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ఎస్‌ఈ కార్యాలయం ఎదుట చేపట్టిన దీక్షలకు మంగళవారం 1104 ట్రేడ్ యూనియన్ నాయకులు మద్దతు తెలిపారు. దీక్షలో నాయకులు వెంకటేష్, రమేష్, సురేందర్, రాజ్‌కుమార్, రమేశ్ పాల్గొన్నారు.

జిన్నింగ్ మిల్లు ఎదుట రైతుల ఆందోళన

తాండూర్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): తాండూర్ మండలం రేపల్లెవాడ పత్తి మిల్లు వద్ద రైతులను మిల్లు యాజమానులు, ప్రభుత్వ ఉద్యోగులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని మంగళవారం రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ సీసీఐ ద్వారా మద్దతు ధర వస్తుందని వెళ్తే దళారులతో కుమ్మక్కై ఇష్టారాజ్యంగా నిబం. దనలు మారుస్తూ ఇబ్బందులు పెడుతున్నారని, ఒక్కో రైతు దగ్గర 40 క్వింటాళ్లకన్న ఎక్కువ కొనమని అది కూడా వ్యవసాయాధికారి సంతకంతో పాటు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ , ఆర్‌ఐ సంతకం ఉంటేనే కొంటామని చెబుతున్నారన్నారు. తమ వాహనాలను పక్కనబెట్టి దళారుల వాహనాలను ముందుకు పంపి ఒక్కొక్కరికి రోజు రెండు ట్రిప్పుల అవకాశం ఇస్తున్నట్లు రైతులు తెలిపారు. మిల్లు యాజమానిని నిలదీస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారన్నారు. ఉన్నతాధికారులు పత్తి రైతులకు న్యాయం చేయాలని కోరారు.



జిన్నింగు మిల్లు ఎదుట ఆందోళన చేస్తున్న రైతులు

బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

బెజ్జూరు, జనవరి 21(ఆంధ్రజ్యోతి): మండలంలో బారెగూడ గ్రామానికి చెందిన బాలిక(16)కు వివాహం చేసేందుకు యత్నించగా అధికారులు మంగళవారం అడ్డుకున్నారు. బాలికను అదే గ్రామానికి చెందిన ఓ అబ్బాయితో వివాహం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. విషయం తెలుసుకున్న జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆపరేషన్ స్మైల్11లో భాగంగా కాగజ్‌నగర్ టీం సహయంతో బాల్య వివాహాన్ని అడ్డుకున్నారు. ఈ మేరకు ఇరు కుటుంబాల పెద్దలకు కౌన్సెలింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో ఆపరేషన్ స్మైల్ ఇన్‌చార్జి ఎస్సై రాజయ్య ఆధ్వర్యంలో బాలికను బెజ్జూరు కేజీబీవీలో చేర్పించారు. కార్యక్ర మంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శంకరమ్మ, కరుణ, సోషల్ వర్కర్, చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్‌వైజర్ ఝాన్సీరాణి, పోలీసు సిబ్బంది మౌనిక, విజయ, శంకర్ పాల్గొన్నారు.

పత్తి దగ్ధం

కౌటాల, జనవరి 21(ఆంధ్రజ్యోతి): కౌటాల మండలం కనికి గ్రామంలో మంగళవారం బుర్రి బాపు ఇంట్లో ప్రమాదవశాత్తు మంటలు అంటుకుని 8 క్వింటాళ్ల పత్తి కాలిపోయింది. ఇంట్లో ఎవరు లేని సమయంలో నిప్పంటుకుని మంటలు వ్యాపించ్లి పత్తితో పాటు క్వింటాలు బియ్యం, రెండు క్వింటాళ్ల వడ్లు కాలిపోయాయి.

గిన్నెధరిలో 6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

ఆసిఫాబాద్/సిర్పూర్(యు), జనవరి 21(ఆంధ్రజ్యోతి): కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలం గిన్నెధరిలో మంగళవారం రాష్ట్రంలోనే అత్యల్పంగా 6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. సిర్పూర్(యూ)లో 6.3, కెరమెరిలో 8.2, వాంకిడిలో 8.5 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సిర్పూర్(యు)లో ఉదయం 10 గంటల వరకూ చలి ప్రభావం చూపుతోంది. దీంతో ప్రజలు రాత్ర వేళ్లలో ఇళ్ల ముందు చలి మంట వేసుకుంటున్నారు.

మంచిర్యాల, జనవరి 21(ఆంధ్రజ్యోతి): మంచిర్యాల జిల్లా కోటపల్లి మం డలంలో మంగళవారం 10.2 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. జైపూర్ మండలంలో 10.7 , వేమనపల్లి మండ లం నీల్వాయిలో 10.8, జన్నారం మండలంలో 10.9 కోటపల్లి మండలం దేవులవాడలో 11.0 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

అభివృద్ధి పనులకు భూమి పూజ

దహెగాం, జనవరి 21(ఆంధ్రజ్యోతి): దహెగాం మండలంలోని ఎన్‌ఆర్‌ఈజీ ఎస్ కింద మంజూరు అయిన పలు అభివృద్ధి పనులకు మంగళవారం ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు భూమి పూజ చేశారు. పార్వతిపేటలో రూ.12 లక్షలతో అంగన్‌వాడీ భవనం, మండల కేంద్రంలో రూ.15 లక్షలతో ప్రధాన రహదారి సీసీ రోడ్డు, పీపీరావు కాలనీలో రూ.20 లక్షలతోగ్రామ పంచాయతీ భవనం, కల్వాడలో రూ.20 లక్షలతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను బీజేపీ కార్యాకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.పారీట్ట పటిష్టతకు కార్యకర్తలు, నాయకులు పాటుపడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ధనుంజయ్, ప్రభాకర్‌గౌడ్, శ్రీనివాస్, సురేష్, మల్లేష్, సంజీవ్, శ్రీనివాస్‌గౌడ్, రవితేజ, శంకర్‌గౌడ్, వినోద్, శ్రీను, గణపతి, మల్లేష్, శ్రీధర్, లక్ష్మణ్, గోపాల్, బొజ్జు, కేదారి, భీమేష్, ప్రదీప్, చందు తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ ప్లాంటు నిర్మిస్తాం

మందమర్రిటౌన్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): ఒడిశా రాష్ట్రంలోని నైని బ్లాకు సమీపం లోనే 1600 మెగా వాట్ల ఉత్పత్తి ప్రాజెక్టు నిర్మిస్తామని దీనికి అవసరమైన స్థలాన్ని కేటాయించాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కోరారు. ఒడిశా సీఎం మోహన్ చరన్ మాంజితో మంగళవారం ఆయన భేటీ అయ్యారు. నైని క్యాప్టిప్ బ్లాక్ అయినందున బొగ్గు గనుల నుంచి ఉత్పత్తి చేసిన బొగ్గును తెలంగాణ రాష్ట్రంలోని మంచిర్యాల జిల్లాలోని జైపూర్ పవర్ ప్లాంటుకు సరఫరా చేయాలని చెప్పారు. జైపూర్ విద్యుత్ నైనీ గని నుంచి దాదాపు వెయ్యి కిలోమీటర్ల దూరంలో ఉన్నందున లాజిస్టిక్స్‌లో చాలా ఇబ్బందులు ఉన్నాయని ఈ నేపథ్యంలో సింగరేణి ఒడిశాలోని నైని గని సమీపంలో పిట్ హెడ్ ఓవర్ ప్లాంట్‌గా 1,600 మెగవాట్ల థర్మల్ పవర్‌ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నదని వివరించారు. దీని ద్వారా ఉత్పత్తి వ్యయం తగ్గుతుందన్నారు. దీంతో పాటు ఉత్పత్తి అయిన బొగ్గు ఉపయోగించే అవకాశం ఉంటుందని తెలిపారు. కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి, సింగరేణి సీఎండీ బలరాం పాల్గొన్నారు.

సమష్టి కృషితో ఎస్టీపీపీకి అవార్డులు

జైపూర్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): ఎస్టీపీపీలో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగుల సమష్టి కృషితోనే ఎస్టీపీపీకి అవార్డులు వచ్చాయని సింగరేణి డైరెక్టర్ (ఈఅండ్ఎం) సత్యనారాయణరావు అన్నారు. ఎస్టీపీపీలో మంగళవారం అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్టీపీపీలో నీటి వినియోగం, సేఫ్టీ అంశాల్లో నాలుగు అవార్డులను సాధించినందుకు అధికారులను, ఉద్యోగులను అభినందించారు. ఇదే స్ఫూర్తితో ఉద్యోగులు మరింత ఉత్సాహంగా అంకిత భావంతో పనిచేయాలన్నారు. ఎస్టీపీపీ సింగరేణి సంస్థ భవిష్యత్‌లో మరిన్ని అవార్డులు, రివార్డులు సాధించే దిశగా పయనిస్తుందన్నారు. ఎస్టీపీపీలో ఇథనాల్ ప్లాంటు, ఎఫ్‌జీడీ, ఫ్లోటింగ్ సోలార్ , గ్రౌండ్ మౌంటెడ్‌సోలార్ పనితీరును వాటిని పూర్తి చేయడానికి అధికారులకు సూచనలు, సలహాలు తెలియజేశారు. 2025 సంవత్సరంలో ప్లాంటు రెండు యూనిట్లను కూడా సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. రాబోయే రోజుల్లో 800 మెగావాట్ల ప్లాంట్‌పనుల ఏ విధంగా చేపడితే బాగుంటుందని అధికారులను అడిగి సూచనలు, సలహాలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఎస్టీపీపీ ఈడీ ఎన్‌వీ రాజశేఖర్‌రావు, అధికారులు శ్రీనివాసులు, జేఎన్ సింగ్, ప్రసాద్, మదన్ మోహన్, తుకారాం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డైరెక్టర్ సత్యనారాయణ

సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె

జైపూర్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): ఎస్టీపీపీలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే నిరవధిక సమ్మెకు సిద్ధం కావాలని హెచ్‌ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ అన్నారు. మండల కేంద్రంలోని జైపూర్‌ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 18న చేపట్టిన టోకెన్ సమ్మెను విజయవంతం చేసినందుకు కార్మికులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. సింగరేణి యాజమాన్యం ఇప్పటికైనా కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించే దిశగా ఆలోచన చేయాలని సూచించారు. త్వరలోనే సింగరేణి సీఎండీ , డైరెక్టర్ పాను కలిసి పవర్ ప్లాంట్‌లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. సమావేశంలో హెచ్‌ఎంఎస్ నాయకులు తిప్పారపు సారయ్య, ఆర్. విక్రమ్ కుమార్, సాయికృష్ణరెడ్డి, చిప్పకుర్తి సంపత్, సత్యనారాయణచారి, నవీన్, సంతోష్, శ్రీధర్, అక్బర్, ధీరజ్, రాజు, మని జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

పునరావాస కాలనీ పనులను పూర్తి చేయాలి

కాసిపేట, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): కళ్యాణి ఖని మెగా ఓసీపీలో ఇళ్ల కోల్పోతున్న దుబ్బగూడెం వాసులకు పునరావాస కాలనీలో ఇంటి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ , ఏరియా జీఎం దేవేందర్ గుత్తేదారులను ఆదేశించారు. మంగళవారం దుబ్బగూడెం పునరావాస కాలనీ పనులను వారు పరిశీలించారు. ఆర్డీవో మాట్లాడుతూ గత కొంత కాలంగా నిర్మాణ పనుల్లో పురోగతి కనిపించడం లేదన్నారు. అధికారులు చొరవ తీసుకుని పనులను వేగవంతం చేసి పూర్తి చేసేలా చర్యలు తీసుకోబవాలని చెప్పారు. అనంతరం భూనిర్వాసితులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో బూనిర్వాసితులు శ్రీనివాస్, రఫి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

విమర్శలు చేయడం సరికాదు



మాట్లాడుతున్న ఐఎన్‌టీయూసీ నాయకులు

మందమర్రిటౌన్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో గుర్తింపు సంఘం నాయకులు మస్టర్లు పడిపోతున్నా మాపై విమర్శలు చేయడం సరికాదని ఐఎన్‌టీయూసీ కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య అన్నారు. ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సింగరేణిలో నాలుగు సార్లు గుర్తింపు సంఘంగా ఎన్నికయ్యామని పదే పదే ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్న ఏఐటీయూసీ నాయకులు కార్మికులకు ఏం మేలు చేశారో జవాబు చెప్పాలన్నారు. చిన్న చిన్న సాకులతో భూగర్భ గనులను మూసివేస్తున్న విధానాలకు వ్యతిరేకంగా తమ యూనియన్ చేపట్టే ఆందోళనలకు కార్మికులు కదం తొక్కాలని కోరారు. సమావేశంలో నాయకులు రాంశెట్టి నరేందర్, మిట్ట సూర్యానారాయణ, వరప్రసాద్, మండ భాస్కర్, ఎస్. వెంకట స్వామి, రాపర్తి శ్రీనివాస్, నూనె సాంబయ్య, రాములు తదతరులు పాల్గొన్నారు.

ఉద్యోగ నియామక పత్రాలు అందజేత

రెబ్బెన, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): జీఎం కార్యాలయంలో మెడికల్ ఇన్వాలిడేట్ అయిన ఉద్యోగుల వారసులకు ఉద్యోగ నియామక పత్రాలను జీఎం శ్రీనివాస్ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణిలో కొత్తగా ఉద్యోగంలో చేరే యువతీయువకులకు నిబద్ధత, రక్షణతో కూడిన విధులు నిర్వహించి సింగరేణి పురోగతికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి ఎస్.తిరపతి, ఎస్‌ఓటు జీఎం కె.రాజమల్లు, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సీనియర్ పర్సనల్ అధికారులు ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఉద్యోగ నియామకపత్రాలను అందజేస్తున్న జీఎం శ్రీనివాస్

సంస్కృతిలో భాగమే బొమ్మల కొలువు

శ్రీరాంపూర్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): తెలుగు ప్రజల సంస్కృతిలో భాగమే బొమ్మలకొలువు అని సింగరేణి డైరెక్టర్(ప్రాజెక్ట్, ప్లానింగ్) జి. వెంకటేశ్వర్ రెడ్డి, ఆయన సతీమణి సునీత, డైరెక్టర్(ఈ అండ్ఎం) డి. సత్యనారాయణ, ఆయన సతీమణి హరిణి, శ్రీరాంపూర్ ఏరియా జీఎం సూర్యనారాయణ, సేవా అధ్యక్షురాలు మాలతి అన్నారు. ప్రతి ఏడాదిలాగానే బొమ్మల కొలువులో భాగంగా శ్రీరాంపూర్ బంగ్లాస్ ఏరియాలోని ఎల్లందు క్లబ్‌లో మంగళవారం వేడుకలు నిర్వహించారు. ఉద్యోగులు నిర్వహించిన శ్రీనివాస కళ్యాణం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు, వేంకటేశ్వర స్వామి ఆలయ నమూనా, రంగవల్లులు, సమ్మక్క, సారక్క గద్దెలు, పల్లె ప్రజల జీవన విధానాన్ని తెలియజేసే ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో లక్ష్మీ, స్వరూప, ఉమా, సుధా, అనిత, లక్ష్మీ, కృష్ణా, సేవా, లేడీస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



శ్రీనివాస కల్యాణం ప్రదర్శనలో పాల్గొన్న ఉద్యోగులు

స్థానిక సమరానికి సిద్ధం...

(5వ పేజీ తరువాయి)

ఎంపీటీసీ స్థానాలు 130 ఉండగా, జడ్పీటీసీ స్థానాలు 16, ఎం పీపీ స్థానాలు 16 ఉన్నాయి. 2730 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలో 2018 పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గత పంచాయతీ ఎన్నికలు జరిగాయి. 2019లో మూడు విడతల్లో ఎన్నికలు జరుగగా, 2024 జనవరి 31తో గ్రామ పంచాయతీల పాలకవర్గం పదవీ కాలం ముగిసింది. ఈ క్రమంలో ముందుగా పంచాయతీ ఎన్నికలకు అధికారులకు ఏర్పాట్లు చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాను అధికారులు ఇప్పటికే సిద్ధం చేశారు.

ఆ గ్రామాల్లో ఎన్నికలు లేనట్లే...

రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సమాయత్తం అవుతుండటంతో మున్సిపాలిటీల్లో విలీన గ్రామాల పరిస్థితిపై ప్రస్తుతం జోరుగా చర్చ కొనసాగుతోంది. మంచిర్యాల ము న్సిపాలిటీ కార్పొ రేషన్‌గా ఏర్పాటవుతుండటంతో విలీన గ్రామాల్లో ఎన్నికల నిర్వహణ ఉండదు. మంచి ర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో నస్పూర్ మున్సిపాలిటీతో పాటు హాజీపూర్ మండలంలోని వేంపల్లి, కొత్తపల్లి, పోచంపాడ్, ముల్కల్ల, గుడిపేట, నంనూరు, నర్సింగాపూర్, చందనాపూర్ గ్రామాలను విలీనం చేస్తూ గెజిట్ కూడా విడుదల అయింది.

సీసీ రోడ్డు పనులకు భూమిపూజ

లక్సెట్టిపేట, జనవరి, 21 (ఆంధ్రజ్యోతి): లక్సెట్టిపేట మండలంలోని పాత కొమ్ముగూడెం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్డు పనులను మంగళవారం మంచిర్యాల జిల్లా ఆర్డీఏ డైరెక్టర్ అంకతి శ్రీనివాస్ టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు నాణ్యతో చేపట్టాలని నిర్లక్ష్యం వహిస్తూ పనుల్లో జాప్యం చేస్తూ ప్రజల రాకపోకలకు ఇబ్బంది కల్పించకూడదన్నారు. నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పింగిళి రమేష్, గ్రామ కమిటీ అద్యక్షుడు దుమ్మని సత్యం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నలిమెల రాజు, తీర్థాల వెంకటేష్ పాల్గొన్నారు.

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

చెన్నూరు, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : ప్రతి ఒక్క వాహనదా రుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సీఐ రవీందర్ కోరారు. రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకుని పట్టణంలోని తెలం గాణ తల్లి చౌరస్తా వద్ద కళాజాత బృందంతో రోడ్డు భద్రతపై అవ గాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించాలని, ధృవీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. వాహనాలపై చలాన్‌లు ఉంటే వెంటనే చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు వెంకటేశ్వర్‌రావు, సుబ్బారావు, కళాజాత బృందం సభ్యులు, వాహనదారులు పాల్గొన్నారు.

వంటింట్లోకి గానుగ నూనె

వయసుతో సంబంధం లేకుండా ప్రస్తుతం రకరకాల జబ్బులు ప్రజలను పీడిస్తున్నాయి. చిన్న వయసులోనే షుగర్, బీపీ వ్యాధులతో ఎంతో మంది సతమతమవు తున్నారు. మారుతున్న జీవన శైలితో పాటు మార్కెట్లో దొరికే రకరకాల ఆహార పదార్థాలు చాలా వరకు కల్తీ కావడం కూడా మన ఆరోగ్యాన్ని దెబ్బ తీయడంతో ఒక భాగమే. దీనిని గమనిస్తున్న కొందరు ఆరోగ్యంపై దృష్టి సారిస్తున్నారు. వంటింట్లో ప్రధాన పాత్ర పోషించే నూనె విషయంలో అత్యంత జాగ్రత్త పడుతున్నారు. మార్కెట్లో కల్తీ నూనెల విక్రయాలు ఎ క్కువ కావడంతో గానుగ నూనెల వైపు మళ్లుతున్నారు. కల్తీ లేకుండా దొరుకుతుండడంతో వాడకాలు ఎక్కువయ్యాయి.



గానుగ ద్వారా తీసిన నూనెలు



ఎద్దు గానుగ ద్వారా నూనె తీస్తున్న నిర్వాహకుడు

- ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తున్న ప్రజలు
- రోజు రోజుకూ పెరుగుతున్న వినియోగం
- వెలుస్తున్న విక్రయ కేంద్రాలు

బెల్లంపల్లి, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : ప్రజల్లో ఆరోగ్యంపై శ్రద్ధ పెరుగుతుంది. కల్తీ లేని పదార్థాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ క్రమంలో ప్రస్తుతం కల్తీ నూనెల బెంగ అందరినీ వెంటాడుతోంది. కల్తీ నూనెలోని చెడు కొలెస్ట్రాల్ ప్రభావంతో గుండె జబ్బులు, అధికమవుతున్నాయని వైద్యులు చెబుతున్నారు. ఆరోగ్యంపై అవగాహన పెరగడంతో వంటల్లో ప్రధానంగా వాడే నూనెలపై దృష్టి సారిస్తున్నారు. ఇటీవల కాలంలో గానుగ నూనెల వినియోగం పె రుగుతోంది.

● వెలుస్తున్న గానుగ నూనె కేంద్రాలు

గానుగ నూనెల తయారీ కేంద్రాలు, విక్రయ కేంద్రాలు పట్టణ ప్రాంతాల్లో క్రమ క్రమంగా విస్తరిస్తున్నాయి. కొందరు గానుగ నూనె కేంద్రాలు ఏర్పాటు చేయడంతో వారికి కావాల్సిన నూనెలను కొనుగోలు చేస్తున్నారు. గింజల నుంచి నూనె తీయడానికి కిలోకు రూ. 30 నుంచి 40 తీసుకుంటున్నారు.

● ఎద్దు గానుగ నూనెలకు డిమాండ్

మార్కెట్‌లో ఎద్దు గానుగ నూనెలకు ఆదరణ పెరుగుతోంది. దీంతో ప్రత్యేక స్టోర్‌లను ఏర్పాటు చేసి విక్రయిస్తున్నారు. గానుగలో పల్లీలు, కొబ్బరి, ను వ్వులు, పొద్దు తిరుగుడు, కుసుమ నూనె, నల్ల నువ్వుల నూనె, ఆవాల నూనె, విప్ప నూనె, ఆముదం వంటి నూనెలు తీస్తున్నారు. గానుగ ద్వారా తీసిన లీటరు పల్లి నూనె రూ. 400 నుంచి 500 ఉంటుండగా, కొబ్బరి నూనె రూ. 580 నుంచి 600ల వరకు లభిస్తోంది. కుసుమ, తెల్ల నువ్వుల నూనె రూ. 600 నుంచి 650 ఉంది. నల్ల నువ్వుల నూనె రూ. 590 వరకు విక్రయిస్తున్నారు. ఆముదం నూనె లీటరుకు రూ. 800 ఉండగా, ఆవాల నూనెరూ.560, విప్పనూనె 520వరకు విక్రయిస్తున్నారు.

ఆదరణ బాగుంది

- శ్రీనివాస్, ఎద్దు గానుగ నూనెల విక్రయ కేంద్రం నిర్వాహకుడు , మంచిర్యాల



గానుగ ద్వారా పల్లీలు, నువ్వులు, ఆవాలు, కూడి కొ బ్బరి, కుసుమ, ఆముదం తదితర నూనెలు తీస్తు న్నాం. ప్రజల్లో గానుగ నూనెలపై అవగాహన పెరగడంతో ఎక్కువగా విక్రయిస్తున్నాం. మార్కె ట్ లో పల్లీలు, కొబ్బరి, నువ్వులకు ఉన్న ధరలు నూనెల ధ రలకు పొంతన లేకుండా ఉండడంతో ఈ నూనెలన్నీ కల్తీవని ఎద్దు గానుగ నూనెలను కొనుగోలు చేస్తున్నా రు.

వినియోగదారులకు కావాల్సిన నూనెను అందిస్తున్నాం

-కేదారి, బెల్లంపల్లి



గానుగ ద్వారా పల్లీలు, నువ్వులు, ఆవాలు, కూడి కొబ్బరి, కుసుమ, ఆముదం తదితర నూనెలు తీస్తు న్నాం. ప్రజల్లో గానుగ నూనెలపై అవగాహన పెరగడంతో ఎక్కువగా విక్రయిస్తున్నాం. పండుగల సీజన్‌లలో విక్రయాలు మరింత ఎక్కువగా ఉంటోంది. మార్కెట్ లో పల్లీలు, కొబ్బరి, నువ్వులకు ఉన్న ధరలు నూనెల ధ రలకు పొంతన లేకుండా ఉండడంతో ఎద్దు గానుగ నూనెలను కొనుగోలు చేస్తున్నారు.

ఆరోగ్య పరంగా చాలా మంచిచి

- అరుణ, గృహిణి, బెల్లంపల్లి

నేను ఆరేళ్లుగా గానుగ నూనె వాడుతున్నాను. కల్తీ నూనెలతో చెడు కొలెస్ట్రాల్ ప్రభావం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్యులు చెబుతున్నారు. గా నుగ నూనెను మన కళ్లముందే గింజల ద్వారా తీసి ఇ స్తుండడంతో ఎలాంటి కల్తీ ఉండడం లేదు. గానుగ నూనెతో వండిన ఆహార పదార్థాలు రుచికరంగా ఉంటున్నాయి.

సింగరేణి ఆస్తుల రక్షణకు కృషి

● ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జక్కారెడ్డి



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి : శ్రీరాంపూర్ ఏరియాలో ఆస్తులను రక్షించేందుకు ఎలాంటి వ్యూ హం అమలు చేస్తున్నారు ?

అధికారి: మూడు టీంలతో ఏరియా లో ఆస్తులను పరిరక్షిస్తున్నాం. ప్రతీ పోస్టులో సిబ్బందిని ఏ ర్పాటు చేస్తున్నాం. ప్రత్యేకంగా నిఘా విభాగంతో అన్ని టీంలను సమన్వయపరుస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : ఏరియాలో సరిపోయినంత సెక్యూరిటీ సిబ్బంది ఉన్నారా ?

అధికారి : పర్మనెంట్ సెక్యూరిటీ సిబ్బంది సరిపోయినంత లేరు. ప్రైవేటు సె క్యూరిటీ సిబ్బందికి ఆయా ఖాళీల్లో వి ధులు కేటాయిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : కొత్తగా పర్మనెంట్ సిబ్బంది నియామకాలు ఇటీవల ఉన్నాయా ?

అధికారి : లేవు. కంపెనీ ఉన్నతాధికా రుల ఆదేశాల మేరకు నియామకాలు ఉంటాయి.

ఆంధ్రజ్యోతి : సెక్యూరిటీ సిబ్బందికి శిక్షణ ఇస్తున్నారా ?

అధికారి: వారంలో రెండుసార్లు వృత్తికి సంబంధించిన శిక్షణ అందిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : సెక్యూరిటీ సిబ్బందికి సౌకర్యాలు ఎలా ఉన్నాయి ?

అధికారి: సిబ్బందికి కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తున్నాం.

- శ్రీరాంపూర్, (ఆంధ్రజ్యోతి)

రైల్వే అండర్ బ్రిడ్జి నుంచి..
రాకపోకలు పునరుద్ధరించాలి

బెల్లంపల్లి, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : కాల్‌టెక్స్‌లోని రైల్వే అండర్ బ్రిడ్జి నుంచి రాకపోకలు పునరుద్ధరించాలని కోరుతూ మంగళవారం ఎమ్మెల్యే గడ్డం వినోద్ రైల్వే జీఎం అజయ్ కుమార్ జైన్‌కు వినతి పత్రం అందించారు. కొన్నేళ్ల క్రితం అండర్ బ్రిడ్జి మూసివేయడంతో బజార్ ఏరియాలోని వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైల్వే అండర్ బ్రిడ్జి నుంచి రాకపోకలు కొనసాగిస్తే పట్టణ ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. ఈ విషయంపై రైల్వే జీఎం సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయ కులు నూరిబాబు, ఖాజా, గౌస్ పాల్గొన్నారు.



రైల్వే జీఎంకు వినతి పత్రం ఇస్తున్న ఎమ్మెల్యే వినోద్

రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక

జైపూర్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు జైపూర్‌లోని జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న ఈసం సంజన ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు నాగోతు శ్యాంసుందర్ సిరంగి గోపాల్ తెలిపారు. మంగళవారం పాఠ శాలలో విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ఆదిలాబాద్‌లో జరిగిన జోనల్ స్థాయి పోటీల్లో సంజన ప్రతిభ కనబర్చి రాష్ట్ర పోటీలకు ఎంపికైందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని తెలిపారు. విద్యార్థినిని తహసీల్దార్ వనజారెడ్డి, ఎంపీడీవో సత్య నారాయణ, ఎంపీవో శ్రీపతి బాపురావు, ఎస్ఐ శ్రీధర్, ఎంఈవో శ్రీనివాస్, ఉపాధ్యాయులు అభినందించారు.



విద్యార్థినిని అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయులు

సంపూర్ణ అక్షరాస్యతకు ఓరియంట్ విరాళం



కలెక్టర్ కుమార్ దీపక్‌కు చెక్కు అందజేస్తున్న ఓరియంట్ అధికారులు

కాసిపేట, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా మండలంలోని 22 గ్రామపంచాయతీ ల్లో సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు దేవాపూర్ ఓరియంట్ కంపెనీ సీఎస్ఆర్‌నిధుల నుంచి రూ. 13,83,480ల చెక్కును కలెక్టర్ కుమార్ దీపక్‌కు మంగళవారం ఓరియంట్ అధికారులు అందించారు. కాసిపేట మండలంలో ఆదివాసీ గిరిజనులు ఎక్కువ మంది ఉన్నారు. నిరక్షరాస్య త శతం కూడా ఎక్కువగా ఉంది. సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు ఓరియంట్ కంపెనీ ఆధ్వర్యంలో నిధులను అందజేస్తున్నట్లు కంపెనీ యూనిట్ హెడ్ బాల గిరిదర్ తెలిపారు. ఆదివాసీ గిరిజన గ్రామాల అభివృద్ధికి కంపెనీ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓరియంట్ హెచ్‌ఆర్ జీఎం ఆనంద్‌కులకర్ణి, ఏవీపీ మైన్స్ సహారే పాల్గొన్నారు.

బడీడు పిల్లలు బడిలో ఉండాలి

కాసిపేట, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : బడీడు పిల్లలు బడిలో ఉండాలని చేస్తున్న సర్వే మంగళవారం దేవాపూర్ కాంప్లెక్స్‌లో సీఆర్‌పీ రమేష్ నిర్వహించారు. చింతగూడెం హ్యాబిటేషన్‌లో ముగ్గురు విద్యార్థులు, మద్దిమాడలో ఇద్దరు, దేవాపూర్‌లో ఆరుగురు విద్యార్థులు, పెద్దాపూర్‌లో ఇద్దరు విద్యార్థులు బడి బయట ఉన్నట్లు గుర్తించామన్నారు. వీరిని సమీప పాఠశాలల్లో చేర్పించి డ్రాపౌట్‌లు జరగకుండా చూస్తామన్నారు. విద్యార్థుల వివరాలను ప్రబంధ పోర్టల్‌లోనమోదు చేయడం జరిగిందన్నారు. వివరాలను ఎంఈవోకు అందించినట్లు తెలపారు.

గట్రావుపల్లికి బస్ సౌకర్యం కల్పించాలని వినతి

కాసిపేట, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గట్రావుపల్లికి ఆర్టీసీ బస్ సౌకర్యం లేక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కొన్ని రోజుల క్రితం నడిచిన బస్సు అర్ధాంతరంగా నిలిపివేశారు. బస్సును పునః ప్రారంభించాలని కోరుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు అట్కపురం రమేష్ మంగళవారం మంచిర్యాల డిపో మేనేజర్ జనార్ధన్‌కు వినతి పత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతాల్లోని ఆదివాసీలు జిల్లా కేంద్రానికి రావాలంటే ప్రైవేటు వాహనాలే కాకుండా కాలినకడన ఆరు కిలో మీటర్లు దేవాపూర్‌కు నడిచి వస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం స్పందించి గట్రావుపల్లి గిరిజన గూడాలకు బస్సును ప్రారంభించాలని కోరారు.

రోడ్లపై కోతులకు ఆహారం వేస్తే జరిమానాలు తప్పవు

జైపూర్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : జైపూర్ నుంచి చెన్నూరు ఫారెస్టు సమీపంలోని జాతీయ రహదారిపై కోతుల కోసం ఆహారం వేస్తే జరిమానాలు తప్పవని జైపూర్ ఎఫ్ఎస్‌వో రామకృష్ణ సర్కార్ పేర్కొన్నారు. మంగళవారం జైపూర్-భీమారం అటవీ ప్రాంతంలో రహదారిపై కోతులకు ఆహారం వేస్తున్న ఇప్పలపల్లి రాజమల్లు, ఆకుదారి పోచయ్యలకు ఒక్కొక్కరికి రూ. 2 వేల చొప్పున జరిమానాలు విధించారు. కార్యక్రమంలో ఎఫ్‌బీవో దీక్ష పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కోటపల్లి, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి పురుషోత్తం నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని సర్వాయిపేట గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ నెల 26 నుంచి ప్రారంభమయ్యే నాలుగు సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కలెక్టర్ కుమార్ దీపక్

బెల్లంపల్లి, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేకూరుతాయని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని 11వ వార్డులో నిర్వహించిన వార్డు సభలో కలెక్టర్ మాట్లాడారు. ఇండ్లు లేని నిరుపేద లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. సొంత స్థలం కలిగి ఉండి ఇండ్లు లేని అర్హత గల నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపజేస్తామన్నారు. దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు పరిశీలించి నిబంధనల మేరకు ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. ఎవరికైనా జాబితాలో పేరు రాకుంటే వార్డు సభల్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, చైర్‌పర్సన్ జక్కుల శ్వేత పాల్గొన్నారు.

హాజీపూర్ : ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న పథకాల ఫలాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం మండలంలోని పెద్దంపేట గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో డీఆర్‌డీవో కిషన్, తహసీల్దార్ శ్రీనివాస్‌రావుదేవ్ పాండేతో కలిసి హాజరై మాట్లాడారు. జాబితాలో వివరాలు రాని వారు దరఖాస్తు చేసుకోవచ్చని, రేషన్ కార్డుల జారీలో నిబంధనలు పాటిస్తూ అర్హులైన అభ్యర్థుల వివరాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ నెల 24వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు.

జన్నారం : మండలంలోని దేవునిగూడ, లోత్రై, కవ్వాల, దేవునిగూడెం తదితర గ్రామాల్లో మంగళవారం అధికారులు గ్రామసభలు నిర్వహించారు. రైతు భరోసా, రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించారు. ఎంపీడీవో శశికళ పాల్గొన్నారు.

లక్సెట్టిపేట: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియతో పాటు రేషన్‌కార్డుల మంజూరు అర్హులైన ప్రతీ ఒక్కరికి తప్పకుండా వస్తాయని మున్సిపల్ కమిషనర్ కల్లెడ రాజశేఖర్ అన్నారు. మంగళవారం లక్సెట్టిపేట మున్సిపాలిటీలోని పలు వార్డులో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కౌన్సిలర్లు, ఏఈవోలు, ఆర్ఐలు పాల్గొన్నారు.

మందమర్రిరూరల్ : ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల కోసం మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం అధికారులు గ్రామసభలు నిర్వహించారు. తహసీల్దార్ సతీష్‌కుమార్, ఎంపీడీవో రాజేశ్వర్ పాల్గొన్నారు.

దండేపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం తహసీల్దార్ సంధ్యరాణి, ఎంపీడీవో జేఆర్ ప్రసాద్ గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేకాధికా రులు విజయ, ధన్‌రాజ్, కురీషద్ అన్వర్, మండల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చెన్నూరు : చెన్నూరు మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో మున్సిపల్ అధికారులు సభలు నిర్వహించారు. లబ్దిదారులు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం దరఖాస్తులు చేసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

జైపూర్ : మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం గ్రామసభలను నిర్వహించారు. ముదిగుంట, మిట్టపల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభకు జెడ్పీసీఈవో గణపతి హాజరయ్యారు. పథకాలు అందని వారు ఉంటే ఈ ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీవో, గ్రామపంచాయతీల ప్రత్యేకాధికారి శ్రీపతి బాపురావు, ఏఈవో ప్రణిత పాల్గొన్నారు.



పెద్దంపేట గ్రామసభలో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్


తాండూర్: మండలంలోని నర్సాపూర్ గ్రామంలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి అంజయ్య, ఆర్డీవో హరికృష్ణ, ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్, పంచాయతీ ప్రత్యేకాధికారి అనిల్‌కుమార్ పాల్గొన్నా రు.

లక్సెట్టిపేట రూరల్: సాగు చేసే భూములకు మాత్రమే రైతు భరోసా ఇస్తామని లక్సెట్టిపేట తహసీల్దార్ దిలీప్‌కుమార్ అన్నారు. గ్రామాల్లో గ్రామసభల్లో పాల్గొని మాట్లాడారు. లిస్టులో పేరు లేకున్న మళ్లీ దరకాస్తు చేసుకోవాలన్నారు. ఎంపీడీవో సరోజ ఉన్నారు.

కాసిపేట : మండలంలోని 11 పంచాయతీల్లో గ్రామ సభలు ప్రశాంతంగా ముగిసినట్లు తహసీల్దార్ భోజన్న తెలిపారు. గ్రామసభల్లో మంగళవారం 152 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఎంపీడీవో సత్యనారాయణసింగ్, ఎంపీవో సఫ్దర్ ఆలీ, పాల్గొన్నారు.

కన్నెపల్లి : మండలంలో మంగళవారం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. గ్రామ సభల్లో ఏర్పాట్లు చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. అనంతరం దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శంకర్, ఎంపీడీవో శంకర్, తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ ఉన్నారు.

వ్యాపార సంఘం అధ్యక్షుడిగా కనకయ్యగౌడ్



మందమర్రిటౌన్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : పట్టణ పాత బస్టాండ్ పద్మశాలి భవన్‌లో మంగళవారం వ్యాపార సంఘం సమావేశం నిర్వహించారు. నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వడ్లకొండ కనయ్యగౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కనకయ్యగౌడ్ తెలిపారు.


ఎమ్మెల్యే పరామర్శ

దహెగాం, జనవరి 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఒడ్డుగూడ గ్రామానికి చెందిన మొహమ్మద్ నజీర్ అహ్మద్ సోమవారం గుండెపోటుతో మృతి చెందడంతో మంగళవారం ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. నాయకులు ధనుంజయ్, ప్రభాకర్‌గౌడ్ ఉన్నారు.

ఎమ్మెల్యేను విమర్శిస్తే సహించేది లేదు

కాంగ్రెస్ నాయకులు

నస్పూర్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : అనేక అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయించి పనులు ము మ్మరంగా చేస్తున్న మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుపై బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తే సహించేది లేదని మున్సిపల్ చైర్మన్ సురిమిల్ల వేణు అన్నారు. నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో మంగళవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తీగల్ పహాడ్‌కు చెందిన దుర్గం వెంకటేశ్ ఇంట్లోకి చొరబడి ల్యాప్‌టాప్, సెల్‌ఫోన్ లాక్కొని ఇష్టం వచ్చినట్లు తిట్టారన్నారు. బాధితులు వెంటనే వెళ్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు అయ్యిందన్నారు. దీంతో కందుల ప్రశాంత్ పై కేసు పెట్టి అరెస్టు చేస్తే అది ఎమ్మెల్యేకు అంటగట్టడం సమంజసం కాదన్నారు. నియోజక వర్గంలో ఏ సంఘటన జరిగిన ప్రేమ్ సాగర్‌రావుకు ముడిపెట్టి దివాకర్ రావుకు అలవాటుగా మారిందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులే కావాలని కేసులో ఇరికించారని మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యానించడం సరైంది కాదన్నారు. కేసుల్లో ఇరుకున్న వ్యక్తి గతంలో కల్యాణ లక్ష్మీ, వృద్దాప్య పెన్షన్లలో కమిషన్లు నొక్కారన్నారు. బురదజల్లే ప్రయత్నాలు చేస్తే తరిమికొట్టాల్సి ఉంటుందని హెచ్చరించారు. దివాకర్ రావు మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నరని ఎద్దేవా చేశారు. బాధితులు దుర్గం వెంకటేశ్, సరోజ, జాన్‌లు మాట్లాడుతూ తన ల్యాప్ టాప్, సెల్‌ఫోన్ గంటలో ఇస్తానని చెప్పి తీసు కున్నరని, ఇవ్వకపోవడంతో తాను వెళ్లి అడిగితే ఇష్టం వచ్చినట్లు తిట్టారన్నారు. దీంతో పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బోయ మల్లయ్య, కోదూరి విజయ్, భూపతి శ్రీనివాస్, తాళ్ళ సంపత్ రెడ్డి, అనిల్, నరేష్, రమేష్, గెల్లు మల్లేష్, యశోద, మల్లయ్య, మల్లేష్ ఉన్నారు.



మాట్లాడుతున్న సురిమిల్ల వేణు, పక్కన తిరుపతి, నాయకులు

గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

మంచిర్యాల క్రైం, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాల పట్టణంలోని తెలంగాణ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో, కళాశాలలో దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ మందపల్లి సంధ్య ఒక ప్రకటనలో తెలిపారు. మైనార్టీ విద్యార్థులకు 5వ తరగ తిలో 60 సీట్లు, ఇతరులకు 20, అలాగే ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీలో మైనార్టీలకు 30, ఇతరులకు పది సీట్లు ఉన్నాయని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు జనవరి 18 నుంచి ఫిబ్రవరి 28 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పూర్తి వివరాలకు 7331170841, 9908959181 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

రిలే దీక్షలు

గర్మిళ్ల, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని టీజీఎన్‌పీడీసీఎల్ విద్యుత్ భవన్ కార్యాలయం ముందు ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం రెండవ రోజుకు చేరుకున్నాయి. ఆర్టిజన్ వెంటనే కన్వర్షన్ ఇవ్వాలని, విద్యార్హతను బట్టి జేఎల్ఎం, సబ్ ఇంజనీర్, జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్ ఇవ్వాలని, ఒకే సంస్థలో ఒకే రూల్స్ వర్తింపజేయాలని తెలిపారు. సమస్యలను పరిష్కరించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. మోహన్‌రెడ్డి, మంచాల శ్రీనివాస్, నర్సయ్య, తిరుపతి, నగేష్, నరేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

గర్మిళ్ల, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : మున్సిపాలిటీలోని 9వ వార్డు అండాలమ్మ కాలనీలో మంగళవారం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను వార్డు కౌన్సిలర్ బొలిశెట్టి సునీతకిషన్ ప్రారంభించారు. ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు సహకారంతో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు ఎడ్ల మల్లేష్, కుమార్, మహేందర్‌రెడ్డి, తిరుపతి, స్వామి పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరం

హాజీపూర్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గఢ్‌పూర్ గ్రామంలో మంగళవారం గర్భకోశ వ్యాధి నివారణ, పశువైద్య చికిత్సలను నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారిణి శాంతిరేఖ మాట్లాడుతూ 39 గేదె జాతి పశువులకు, 21 ఆవులకు ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు చేశామన్నారు. డాక్టర్ సరిత, గోపాల మిత్ర సూపర్ వైజర్ రవి, గోపాలమిత్ర రమేష్ పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి

రెబ్బెన, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): రోడ్డు భద్రత నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని ఆర్టీవో తోట తిరుపతి అన్నారు. మంగళవారం రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా గోలేటి క్రాస్ రోడ్డు వద్ద ఆటో డ్రైవర్లతో ఏర్పాటు చేసిన అవగాహణ సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రతి ఆటో డ్రైవర్ తప్పకుండా లైసెన్సులు తీసుకోవాలన్నారు. అలాగే ప్రమాదాలు జరుగకుండా నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు ప్రతాప్ పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రంలో వివరాలు తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ దీపక్‌తివారి

గర్భిణులకు అవగాహన కల్పించాలి

వాంకిడి, జనవరి 21(ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో గర్భిణులు సమీప ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాలలో తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా సిబ్బంది అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ దీపక్‌తివారి అన్నారు. మండల కేంద్రంలో గల అంగన్‌వాడీ కేంద్రాన్ని మంగళవారం తనిఖీ చేశారు. ఆహార సామాగ్రి నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలు, మహిళల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుదని తెలిపారు. పిల్లలకు సకాలంలో పౌష్టికాహారం అందించాలని చెప్పారు. శారీరక, మానసిక ఎదుగుదల లోపం ఉన్న పిలల్లను గుర్తించి పోషక విలువలు కలిగిన ఆహారం అందించాలని సూచించారు.

కనీస వేతనం అమలుకు డిమాండ్

ఆసిఫాబాద్, జనవరి 21(ఆంధ్రజ్యోతి): ఆశా వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఆశా వర్కర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో సమ్మె చేసిన ప్రతిసారి ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమకు భరోసా కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అంతకు ముందు కలెక్టరేట్ వరకు ఆశావర్కర్లు, నాయకులు పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పద్మ, సీఐటీయూ నాయకులు శ్రీనివాస్, కృష్ణమాచారి, టీకానంద్, స్వరూప, వనిత, నవీన, భారతి, లక్ష్మి, సరోజ, దేవి, పంచశీల, భీంబాయి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఆశా వర్కర్లు



జైనూర్‌లో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం

జైనూర్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): జైనూరు ఏజెన్సీలో శాంతిభద్రతల పరిరక్షణకే పోలీసు కవాతు నిర్వహించామని ఏఎస్పీ చిత్తరంజన్ అన్నారు. మండల కేంద్రంలోని వడ్డెర(సంజీవన్ నగర్) కాలనీ నుంచి ఎస్సీ కాలనీ వరకు ఏఎస్పీ చిత్తరంజన్ సిబ్బందితో కలిసి మంగళవారం పోలీసు కవాతు నిర్వహించారు. అనంతరం పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఎస్పీ మాట్లాడారు. జైనూరు ప్రాంతంలో శాంతి భద్రతల కోసం రెండు రోజుల క్రితం మరో రెండు వందల మంది ప్రత్యేక బెటాలియన్ ఫోర్స్‌ను రప్పించామని చెప్పారు. వారికి ఈ ప్రాంతంపై అవగాహన కల్పించాలనే కవాతు నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో సీఐ రమేశ్, ఎస్ఐలు సాగర్, గంగన్న సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న సర్వే

ఆసిఫాబాద్, జనవరి 21(ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ మండలంలో బడి బయట పిల్లల గుర్తింపు సర్వే కొనసాగుతుందని ఎంఈవో రాథోడ్ సుభాష్ అన్నారు. మండలంలో సీఆర్పీలు మంగళవారం ఇంటింటికీ తిరుగుతూ మధ్యలో బడి మానేసిన విద్యార్థులను గుర్తించారు.

బుద్ధుడి మార్గంతోనే శాంతి

వాంకిడి, జనవరి 21(ఆంధ్రజ్యోతి): బుద్ధుడి మార్గంతోనే శాంతి నెలకొంటుందని భారతీయ బిక్షు సంఘ్ ప్రధాన కార్యదర్శి ధమ్మ సారథి అన్నారు. మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. కార్యక్రమంలో బౌద్ధ సభ జిల్లా అధ్యక్షుడు అశోక్, మహేష్, రోషన్, రాజేశ్వర్, రమేష్, చంద్రమణి, విఠల్, నూతన్, రమేష్, చింటు, మహేందర్, ప్రశాంత్, భీంరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందన

ఆసిఫాబాద్, జనవరి 21(ఆంధ్రజ్యోతి): ఇటీవల రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఇన్‌స్పైర్ అవార్డు కాంపిటేషన్‌లో జాతీయ స్థాయికి ఎంపికైన ఆసిఫాబాద్ మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థి సూరజ్ సొలంకిని మంగళవారం అదనపు కలెక్టర్ దీపక్ తివారి అభినందించారు. జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలని సూచించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఆసిఫాబాద్, జనవరి 21(ఆంధ్రజ్యోతి): టీఎస్‌టీడబ్ల్యూటీయూ డైరీ, క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లా, గిరిజన సంక్షేమ శాఖ డీడీ రమాదేవి, నాయకులు ఉద్ధవ్, కృష్ణారావు, గోపాల్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



ఆసరా పెంపు ఊసేది?

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే ఆసరా పింఛన్లు పెంచుతామని ఇచ్చిన హామీ అమలుకు నోచుకోవడం లేదని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. వృద్ధులకు రూ. 4,016, దివ్యాంగులకు రూ. 6,016 ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటినా దాని ప్రస్తావనే లేకపోవడంతో లబ్ధిదారులు ఆశగా వేచి చూస్తున్నారు.

- ఏడాది దాటినా అమలుపై స్పష్టత కరువు
- లబ్ధిదారులకు తప్పని ఎదురుచూపులు
- జిల్లాలో 56,225 మంది పెన్షన్‌దారులు

ఆసిఫాబాద్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టి ఏడాది అవుతున్న ఆసరా పింఛన్ల పెంపు ఊసేత్తడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.2,016 పెన్షన్ ఇవ్వగా, తాము అధికారంలోకి వస్తే ఆసరా పెన్షన్లు రెండింతలు చేస్తామని, కుటుంబంలో ఇద్దరికి సమానంగా పెన్షన్లు ఇస్తామని 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చారు. కాగా ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్న హామీ అమలు కావటం లేదని పెన్షన్‌దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వస్తున్న పెన్షన్ తమ అవసరాలకు ఉపయోగపడుతున్నప్పటికీ ప్రస్తుతం నిత్యవసరాల ధరలు భారీగా పెరుగడంతో ప్రభుత్వం పెన్షన్ డబ్బు లు ఏ మాత్రం సరి పోవడం లేదని పెన్షన్‌దారులు చెబుతున్నారు. ప్రభుత్వం పెన్షన్ పెంపు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

ఎన్నికల సందర్భంగా..

అసెంబ్లీ ఎన్నికల్లో హామీల్లో భాగంగా ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీ అమలులో పింఛన్ల పెంపు విషయంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు.. రాష్ట్రంలో కొలువు తీరిన ప్రభుత్వం తమ పెన్షన్ పెంచుతుందని ఎన్నో ఆశలు ప్రభుత్వంపై పెట్టుకున్నామని పెన్షన్‌దారులు ఆవేదన చెందుతున్నారు. వృద్ధులకు రూ.2016 నుంచి రూ.4016కు, దివ్యాంగులకు పెన్షన్ రూ.4016 నుంచి రూ.6016కు పెంచుతామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని, ఆ హామీ ప్రకారం ఆసరా పెన్షన్లను పెంచి ఆదుకోవాలని లబ్ధిదారులు ఆశతో ఎదురు చూస్తున్నారు. ఇటీవల నిర్వహించిన కేబినెట్ సమావేశంలోనూ పింఛన్లను పెంచే విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో లబ్ధిదారులు నిరాశ చెందుతున్నారు.

జిల్లా వ్యాప్తంగా ..

కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో మొత్తం 56,225 మంది పెన్షన్ దారులున్నారు. ఇందులో వృద్ధాప్య పెన్షన్‌దారులు 24,235, దివ్యాంగులు 5,974, వితంతులు 22095, చేనేత పెన్షన్లు 489, గీతా కార్మికులు 139, బీడీ కార్మికులు 86, ఒంటరి మహిళల 2,605, ఫైలేరియా బాధ్యితులు 567, డయాలసిస్ బాధితులు 35 మంది ఉన్నారు. వీరికి ప్రతి నెలా సుమారు 13కోట్ల రూపాయలను ఆసరా పెన్షన్ల ద్వారా ప్రభుత్వం అందజేస్తోంది.

ఆసరా పింఛన్ పెంచాలి..

ఇస్లాంబిన్ హసన్, దివ్యాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి



కాంగ్రెస్ ప్రభుత్వం ఆసరా పింఛన్ పెంచేందుకు చర్యలు తీసుకోవాలి. గత ప్రభుత్వం దివ్యాంగులకు ఆసరా పెన్షన్ కింద రూ.4016 ఇచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వృద్ధుల ఇచ్చే పెన్షన్ రూ.2016 నుంచి రూ.4016, దివ్యాంగుల పెన్షన్ రూ.4016 నుంచి రూ6016 ఇస్తామని హామీ ఇచ్చింది. ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేసి లబ్ధిదారులను ఆదుకోవాలి.

మాలి సంఘం రాష్ట్ర కార్యదర్శికి సన్మానం

కౌటాల, జనవరి 21(ఆంధ్రజ్యోతి): మండలానికి చెందిన వసంత్‌రావు మాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడంతో మంగళవారం ఆయనను మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప శాలువాతో సన్మానించారు. ఆయన వెంట నాయకులు మాదవ్, జనార్ధన్, మారుతి, వెంకటి, వినోద్, నగేష్, భీంరావు, చంద్రశేకర్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ

సిర్పూర్(టి), జనవరి 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని లోనవెల్లి, కర్జపల్లిలోని కోనేరు కాలనీలో అంబేద్కర్ విగ్రహా ఏర్పాటుకు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మంగళవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్ర మంలో అంబేద్కర్ సంఘం నాయకులు విక్రం, తుకారాం, మహదేవ్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం వేతనాలు విడుదల చేయాలి

సిర్పూర్(టి), జనవరి 21(ఆంధ్రజ్యోతి): డీడీఎన్ అర్చకుల మూడు నెలల వేతనం వెంటనే విడుదల చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంగు సత్యనారాయణ శర్మ డిమాండ్ చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడు నెలలుగా వేతనాలు మంజూరు కాక అర్చకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. చాలీచాలని వేతనంతో సేవలందిస్తున్న డీడీఎన్ అర్చకుల ఆవేదన ప్రభుత్వం గుర్తించాలని కోరారు. తాము ఇబ్బందులు పడకుండా నెలనెలా వేతనాలు విడుదల చేసందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవలని కోరారు. . ఆయన వెంట అర్చకులు జగదీష్ శర్మ, నరేష్, మహేశశర్మ, దత్తత్రేయ, గిరీష్, ప్రశాంత్, మధుకర్ తదితరులు ఉన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు

- కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, జనవరి 21(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూస్తామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. ప్రజల దగ్గర నుంచి సంక్షేమ పథకాలపై అభిప్రాయ సేకరణ సర్వేకు సంబంధించిన జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం బాబాపూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆర్డీవో దత్తారాంతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసా కింద సాగు భూములకు మాత్రమే భరోసా మొత్తాన్ని అందజేయనున్నామని చెప్పారు. రాళ్ల గుట్టలు, వెంచర్లు, ప్లాట్లు లాంటి భూములను గుర్తించామని తెలిపారు. భూమి లేని నిరుపేదలు గ్రామీణ ఉపాధిహామీ పథకంలో 20 రోజులపైగా పని చేసిన కుటుంబాలను గుర్తించామని చెప్పారు. వీరికి ఏడాదికి రూ.12 వేలు చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. అర్హులైన వారి జాబితాను గ్రామసభలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి చదివి వినిపిస్తారని తెలిపారు. జాబితాలో లేని వారు ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సెల్‌లో తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసా ద్‌రావు, నాయకులు చరణ్, తహసీల్దార్ రోహిత్ దేశ్‌పాండే పాల్గొన్నారు.

కాగజ్‌నగర్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): ప్రజాపాలన గ్రామ, వార్డు సభలను దరఖాస్తుదారులు సద్వినియోగం చేసుకోవాలని సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా తెలిపారు. మంగళవారం కాగజ్‌నగర్ మండలంలోని ఎస్పీఎంటిస్ కాలనీ, కాగజ్‌నగర్‌లోని పలు వార్డుల్లో ఏర్పాటు చేసిన సభల్లో ఆమె మాట్లాడారు.ఆయా కార్యాక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ అంజయ్య, ఎంపీడీవో రమేశ్, ఏపీవో బుచ్చన్న పాల్గొన్నారు.

వాంకడి జనవరి 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్‌కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అర్హులైన లబ్దిదారులకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. లబ్దిదారుల ఎంపిక కోసం మంగళవారం మండలంలోని బంబార గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో డిఎల్‌పీఓ ఉమర్, తహసీల్దార్ రీయాజ్‌అలి, ఏపీఎం శ్రావణ్, ఏఈఓ పరిమళ, గిర్దావార్ మాజీద్, కార్యదర్శి ధర్మ పాల్గొన్నారు.

కెరమెరి, జనవరి 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని సాంగ్వి, గోయగాం, నిశాని, పార్ద, జోడేఘాట్, బాబేఝరితో పాటు పలు గ్రామాల్లో మంగళవారం గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించారు. సాంగ్వి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో జడ్పీ సీఈఓ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఆయా గ్రామ సభల్లో ఎంపీడీవో అంజద్‌పాషా, ఎంఈవో ప్రకాష్, ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

బెజ్జూరు, జనవరి 21(ఆంధ్రజ్యోతి): బెజ్జూరు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో మండల ప్రత్యేకాధికారి నదీం ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఈ నెల 26 నుంచి ప్రవేశ పెడుతున్న నాలుగు పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల వివరాలను చదివి వినిపించారు. కార్యక్రమంలో కార్యదర్శి తుకారాం, నాయకులు హర్షద్ హుస్సేన్, శ్రీవర్ధన్ పాల్గొన్నారు.

సిర్పూర్(టి), జనవరి 21(ఆంధ్రజ్యోతి): అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. మంగళవారం సిర్పూర్(టి) మండలంలో ప్రారంభమైన గ్రామ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఏవో గిరీష్, పంచాయతీ కార్యదర్శి సందీప్, పాల్గొన్నారు. లోనవెల్లి గ్రామంలో ఎంపీడీవో సత్యనారాయణ, డీటీ బక్కయ్య, ఎంఆర్ఐలు కమలాకర్, గోపాల్, ఎంసీ తదితరుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు.

పెంచికలపేట, జనవరి 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని దరోగపల్లి, పోతెపల్లి, బొంబాయిగూడ, లోడ్పల్లి, ఆగర్‌గూడ తదితర గ్రామాల్లో ప్రత్యేకాధి కారుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావు, ఎంపీడీఓ అల్బర్ట్, ఎంఈఓ రమేష్‌బాబు, ఏఈ ఖదీర్, కార్యదర్శులు రాకేష్, మనీషా, ఎఫ్ఏ సురేష్, తిరుపతి, జగాడి రాం తదితరులు పాల్గొన్నారు.

కౌటాల, జనవరి 21(ఆంధ్రజ్యోతి): మండలంలో గ్రామ పంచాయతీల ఆవరణలో మండల ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. ఎంపీడీవో ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



బాబాపూర్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే



కాగజ్‌నగర్‌లో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా

రెబ్బెన గ్రామసభలో స్థానికుల వాగ్వాదం

రెబ్బెన, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): రెబ్బెన పంచాయతీ కార్యాలయం ఎదుట మంగళవారం ఏర్పాటు చేసిన గ్రామసభలో తీవ్ర గందరగోళం నెలకొంది. గ్రామ సభలో అధికారులు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, అర్హుల జాబితాతో పాటు కొత్త రేషన్ కార్డులు పొందటానికి అర్హులైన జాబితాను ప్రకటించారు. ఇందులో తప్పులు ఉన్నాయని, లక్షాధికారులకే మళ్లీ ఇండ్లు రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని గ్రామస్థులు అధికారులతో వాగ్వావాదానికి దిగారు. ఈ సందర్భంగా అడిషన్ కలెక్టర్ డేవిడ్ మాట్లాడుతూ ప్రస్తుతం అర్హుల జాబితాను మాత్రమే ప్రకటించామని చెప్పారు. ఇందులో అభ్యంతరాలున్న తమ దృష్టికి తీసుకరావచ్చన్నారు. ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు కాని అర్హులు ఎవరైనా ఉన్నట్లు అయితే దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. రెబ్బెన సీఐ బుద్ధ స్వామి, ఎస్సై చంద్రశేఖర్ అక్కడికి చేరుకొని శాంతి భద్రతలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ ఇఇ స్పెషల్ అధికారి ప్రభాకర్ రావు, గ్రామ కార్యదర్శి రవి కుమార్, ఏఈవో రాకేష్‌లతో పాటు నాయకులు పాల్గొన్నారు.



రెబ్బెన గ్రామసభలో వాగ్వాదం చేస్తున్న గ్రామస్థులు

బూరెపల్లిలో అధికారుల నిలదీత

చింతలమానేపల్లి, జనవరి 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని బూరెపల్లి గ్రామంలో మంగళ వారం నిర్వహించిన గ్రామసభలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీ నిర్ణయంలో అవకతవకలు జరిగాయని అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం చేయాలని కోరుతూ అధికారులను పలువురు నిలదీశారు. అలాగే రేషన్ కార్డులు అర్హులైన వారికి అందడం లేదని ఆరోపించారు. తమకు న్యాయం చేయకపోతే జిల్లా కలెక్టర్‌తో పాటు ఇన్‌చార్జి మంత్రికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఎంపీవో గ్రామ ప్రత్యేకాధికారి సుధాకర్‌రెడ్డి, పోలీసులు గ్రామస్థులను సముదాయించారు. కమిటీని రద్దు చేసేందుకు ఉన్నతాధికారులకు నివేదిస్తామని చెప్పడంతో గ్రామస్థులు శాంతించారు.